24 నుంచి తిరుమల దర్శనం

నవతెలంగాణ -జడ్చర్ల



తిరుమల శ్రీవారి దర్శనం సిఫార్సు లేఖల విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వాఖ్యలు,కష్టం కార్య రూపం దాల్చనున్నాయి. ఈ నెల 24 వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రం లోని అన్ని పార్టీల ప్రజాప్రతి నిధులు ఇవ్వ నున్న సిఫార్సు లేఖలను టీటీడి అను మతించనున్నారు.ప్రతి సోమవారం,మంగళవారం వీఐపీ బ్రేక్ దర్శనం. బుధవారం,గురువారం 300 ప్రత్యేక దర్శనం కొరకు ఒక్కో ప్రజా ప్రతినుండి రోజుకు ఒక సిఫార్సు లేఖ చొప్పున టీటీడి అనుమతి ంచనున్నది.ఒక్కో లేఖ పైన 6 సభ్యులు శ్రీవారి దర్శనం చేసుకునేవీలు తెలంగాణ ప్రజలకు కల్పించడం లో ముఖ్యపాత్ర పోషించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

మంగళవారం | మార్చి 18, 2025 | www.navatelangana.com

జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- బస్సును ఢీకొన్న కారు ,తాతా మనవడు మృతి

నవతెలంగాణ- జడ్చర్ల



కారు అదుపుతప్పి ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఘటనలో తాతా ,మనవడు మృతి చెందగా తల్లికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన సోమవారం జడ్చర్ల మండలం పరిధిలోని మాచారం జాతీయ రహదారి 44 వద్ద జరిగింది. స్పీడ్ గా వస్తున్న కారు టైరు పగిలిపోవడంతో హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్ వస్తున్న కారు టైరు పగిలి డివైడర్నును దాటుకొని ఆర్టీసీ బస్సును ఢీకొన్నది. ఈ ఘటనలో తాతా-మనవలు వెంకట్ రెడ్డి, మనవడు మున్ని, ముగ్గురు కారులో ఉండగా ప్రమాదం జరిగింది. వీరంతా మహబూబ్ నగర్ ప్రేమ్‌నగర్ కాలానికి చెందినవారుగా గుర్తించారు. కారు బస్సును డీకోట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయింది. వెంకట్ రెడ్డి మరియు మనవడు ఇద్దరు కారులోనే ఇరుక్కుని పోయారు. స్థానికులు వారిని అతి కష్టం మీద బయటకు తీసి హాస్పిటల్ కి తరలించగా డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. తీవ్రంగా గాయపడిన మున్ని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది.

చెరువులో నీటిని తోడేయకుండా చర్యలు తీసుకోండి

- జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ గంజి

నవతెలంగాణ-మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లాలోని 17 మండలాలలో చెరువులో నీటిని మోటార్ల ద్వారా పంట పొలాలకు తోడి వేస్తుండడంతో చెరువులు ఎండిపోయి చాపలు చనిపోవడం ద్వారా మత్స్యకారుల ఉపాధి దెబ్బతింటుందని జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ గంజి ఆంజనేయులు అన్నారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు డైరెక్టర్ తో కలిసి వినతి పత్రం అందించారు.ఈ ఏడాది జిల్లా మత్స్యశాఖ సంఘాల ద్వారా ఆలస్యంగా చెరువులో చేప పిల్లలు వదలడం జరిగిందన్నారు. చేప పిల్లలు పెరిగి చేతికి వస్తున్న ఈ సమయంలో నీటిని బయటికి తోడి వేయడం ద్వారా చేపలు చనిపోతున్నాయి అన్నారు.చెరువులపై ఆధారపడి బతికే మత్స్యకారులకు నష్టం జరిగే ప్రమాదం వచ్చిందని గుర్తు చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం గ్రామీణ ప్రాంతంలోని చెరువుల సొసైటీ సభ్యులను, గ్రామ సభల ద్వారా సమావేశాలు ఏర్పాటు చేసి నీటిని తోడైయకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో హన్వాడ మత్స్య సహకార సంఘం డైరెక్టర్ రామచంద్రయ్య , నవాబుపేట మండలం పండుగ యాదయ్య గండీడు మండలం వెంకటయ్య, అమిస్తాపూర్ ఎర్ర బాలప్ప, తిమ్మసానిపల్లి పిట్టల వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



నవాబ్ పేట మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో 16 లక్షల రూపాయల అంచనాలతో ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డును గ్రామ నాయకులు పాశం కృష్ణయ్య, నర్సింహులు, నరెందర్, శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే నిధులను గ్రామంలో పలు కాలనీలలో సీసీ రోడ్లు వేసేందుకు వాడుకోవడం జరిగింది అని అన్నారు నిధులు మంజూరుకు ఎంపీ డీకే అరుణ సహకారంతో గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు 100శాతం పనులు కల్పించాలి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



నవాబ్ పేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు 100శాతం పనులు కల్పించాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు.గ్రామాల్లోని మౌలిక వసతులు, తాగునీటి సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాం నాయక్ మాట్లాడుతూ వన నర్సరీలలో వంద శాతం మొక్కలు పెంచేందుకు సరైన సమయంలో నీటిని అందించాలని సూచించారు ఉపాధి హామీలో భాగంగా కూలీల శాతం పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు రికార్డులను అప్డేట్ చేయాలని,టాక్స్ కలెక్షన్స్ ఎల్ఆర్ఎస్ కట్టుకునేందుకు 25శాతం రాయితీపై అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎల్-1 లిస్టు సిద్ధం చేసి ఉంచాలని సూచించారు,తదితర అంశాలపై పలు సలహాలు సూచనలు చేశారు.గ్రామలలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ బద్రు నాయక్, ఏపీవో జ్యోతి ఈసీ నర్సింహ చారి క్షేత్రస్థాయి అధికారులు జైపాల్ రెడ్డి విక్రమ్ శివ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

టిబి రోగులకు పోషణ కిట్లు పంపిణీ



నవ తెలంగాణ మహబూ బ్ నగర్

లోక్ భారతీ ఎడ్యుకేషన్ సొసైటీ , ఆరగెన్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో టి.బి.రోగులకు అంద చేస్తున్ననిక్షయ్ పోషణ కిట్లు,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,డి.ఎం.హెచ్. ఓ డాక్టర్ కృష్ణ, డీటీసీఓ డాక్టర్ మల్లికార్జున్‌డీఐఓ డాక్టర్ పద్మజ, పీఓ డాక్టర్ భాస్కర్ నాయక్ , జిల్లా టిబి ఫీల్డ్ సిబ్బంది హాజరయ్యారు. 33 ఆహార బాస్కెట్లు టిబి రోగులకు పోషణ మద్దతు కోసం పంపిణీ చేశారు.

ఆర్థిక సాయం అందజేత

మిడ్జిల్ : ఇటీవల కల్వకుర్తి నుండి మోటార్ సైకిల్‌పై మిడ్జిల్ కు వస్తుండగా ముద్దుల కుంట తండాకు చెందిన మూడావత్ రాజు తన కుమారుడు మూడావత్ నరేష్ , కోడలు ఇద్దరు కల్వకుర్తి నుండి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయాలైయ్యాయి. వారిని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నాయక్, సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి ప్రమాదానికి గురైన వాహనాన్ని గుర్తించి ఈ ప్రమాదం చేసిన వారిని గుర్తు వారి నుండి కొంత నష్టపరిహారం ఇప్పించినట్లు ఆయన చెప్పారు. దానితోపాటు ప్రమాదం చేసినా వాహనం యొక్క ఇన్సూరెన్స్ ద్వారా వారికి ఆస్పత్రి ఖర్చు ప్రమాద భీమ డబ్బులు పొందుటకు కావాల్సిన పత్రాలు ప్రమాదం అయిన వ్యక్తుల వివరాలు అడ్వొకేట్ నీ ఇంటికి పిలిపించి పూర్తి వివరాలు వివరించినట్లు ఆయన పేర్కొన్నారు.ఆయన వెంబడి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సీతారామ్ నాయక్, మసిగుండ్లపల్లి మాజీ ఉపసర్పంచ్ శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఉమ్రా యాత్రికుడికి ఘన సన్మానం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ తున్న జిల్లా కేంద్రానికి చెందిన ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హాదిని ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్ తన స్నేహి తులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మాని ంచారు. రంజాన్ మాసంలో ఉమ్రా యాత్ర చేయడానికి అవకాశం రావడం ఎంతో అదృష్టమన్నారు. ఉమ్రా షరీఫ్ యాత్రలో జిల్లా ప్రజల క్షేమం కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎండి అతహర్, ఫేరోజ్, మహమ్మద్ సమీర్, ఆశ్రార్ అహ్మద్, మహమ్మద్ జలాల్,ఎండి హసన్, ఎండి.తబ్రెజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 130 ఫిర్యాదులు

- ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 130 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ల కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం పూర్తి అయ్యే వరకు త్రాగు నీటి సరఫరా,విద్యుత్ సరఫరాపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.పంచాయతీ కార్యదర్శులు,ఎంపీఆర్.,ఎంపీడీఓ లతో మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలో తాగు నీటి సరఫరా,విద్యుత్ సరఫరాపై సమీక్షించాలని అన్నారు.పంటల పరిస్థితిని పరిశీలించాలన్నారు. భూగర్భ జలాలు ఇంకి పోయి పంటలు ఎండిపోకుండా రైతులతో మాట్లాడి నీటి వృధా,పొదుపు,ప్రత్యామ్నాయ నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు,కేజీబీవీలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం,పరిసరాలు పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.16 మండలం లలో ఎంపిక చేసిన 16 జీపీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు మార్క్ అవుట్ చేసి గ్రౌండింగ్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో చదువు లో వెనుకబడిన విద్యార్థులకు కార్యక్రమం పది పాఠశాలల్లో ప్రారంభించినట్లు తెలిపారు.మిగతా 43 పాఠశాలలో కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.చదివే నైపుణ్యాలు పెంపొందించి రాయడం,ప్రాథమిక గణిత సామర్థ్యాలు మెరుగు పరచడానికి ద్వారా సాఫ్ట్ వేర్‌తో బోధన జరుపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,,ఆర్‌డిఓ. నవీన్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చేయండి : ఎస్పీ



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ శాఖ అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలని జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధితుల నుండి 15 ఫిర్యాదులను స్వీకరించారు., వాటిని చట్ట ప్రకారం పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. భూ తగాదాలు కోర్టు ద్వారానే లేదా పరస్పర సహకారంతో పరిష్కరించుకోవాలని, ఆవేశానికి లోనుకాకూడదని ఫిర్యాదుదారులకు ఎస్పీ తెలియజేశారు. బాధితులు తీసుకువచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని, అవసరమైతే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. అలాగే, ఫిర్యాదుదారులకు పరిష్కారం గురించి సమాచారం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలకు భరోసా కల్పించేలా న్యాయం అందించాలన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.

ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే కుట్రను తిప్పికొడదాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి
- 48 గంటల ధర్నా ప్రారంభం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఐసీడీఎస్ లను పిఎంసి మొబైల్ సెంటరుకు అప్పజెప్పాలని చేస్తున్న కుట్రన్ పోరాటాల ద్వారా తిప్పి కొడదామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు.48 గంటల ధర్నాలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం 48 గంటల మొదటిరోజు భారీ ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేయడానికి పీఎంశ్రీ,మొబైల్ సెంటర్లను, నూతన విద్యా విధానంలో భాగంగా అంగన్వాడీల సెంటర్లను ప్రైవేటీకరి ంచడానికి, ఐసీడీఎస్ స్వతంత్రతను నిర్వీర్యపరచడానికి, ఐసీడీఎస్ లో అనేక మార్పులు చేస్తున్నారన్నారు. ఐసీడీఎస్‌ను మూతపడే స్థితికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తగ్గించి, అంగన్వాడీలకు మంగళం పాడడానికి నిర్ణయం తీసుకున్నదని మండిపడ్డారు.ఈ విధానాల వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అంగన్వాడీలు ఆందోళన చేపట్టారని, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అంగన్వాడీలకు 18 వేతనము తక్షణమే ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం 26వేల వేతనం పర్మినెంట్, గ్రాటిటీ ,పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కమర్‌అలీ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న, కేవీపీఎస్ నాయకులు ఆదివిష్ణు వర్ధన్, ఆవాజ్ నాయకులు జాంగిర్ మద్దతుగా తెలిపారు. కార్యక్రమంలో గౌస్య బేగం, మహమూద, , పద్మ ఉన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు రూ.18 వేల ఇవ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు రూ.18 వేల ఇవ్వాలని,ఆశాల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు సావిత్రి, అమృత అన్నారు.సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వర్కర్లకు వెంటనే ఆశావర్కర్లకు 18 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిపోయిన ఆశా వర్కర్లకు ఇప్పటివరకు వేతనాలుపెంచలేదు.ఆవా వర్కర్లకు పని భారాన్ని పెంచి, పారితోషికం పేరుతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ఈ ప్రభుత్వం వెంటనే ఆశల సమస్యల పైన యూనియన్ నాయకులతో చర్చించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు గతంలో చేసిన లెప్రసీ సర్వే డబ్బులు ఇప్పటివరకు ఆశాలకు అందలేదు. మళ్ళీ గ్రామాలలోని పరిస్థితి సర్వే చేయమని ఆశాలపై ఒత్తిడిని పెట్టడం సరికాదన్నారు. ఎగ్జామ్ డ్యూటీ లేస్తూ, ఇతర పనులు చేస్తూ మళ్ళీ సర్వేలు చేయాలంటే ఆశలపై పని భారం పెరుగుతుందన్నారు. ఆశలకు ఉద్యోగ భద్రత, రక్షణ కల్పించాలని, జగిత్యాలలో ఆశా వర్కర్ పై జరిగిన అత్యాచారం నిందితులను వెంటనే ఉరిశిక్ష వేయాలన్నారు. ఆశల జోలికి వస్తే కఠినమైన చట్టాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై గ్రామస్థాయి నుంచి ఉద్యమం

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పి జగన్



నవ తెలంగాణ జడ్చర్ల

జడ్చర్ల మండలం లింగంపేట్ గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు.సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు పి జగన్ మాట్లాడుతూ గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించగా 4వ,7వ వార్డులలో నాలుగు సంవత్సరాల నుండి డ్రైనేజీ ఏర్పాటు చేయకపోగా మురికి నీరు కాల్వలుగా పారి క్రిమి కీటకాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతూ రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా రోడ్లు లేక రాత్రి సమయంలో ప్రజలు ప్రమాదాలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు గ్రామంలో 50 నుండి70 మంది వరకు ఉన్నారని, ప్రస్తుతానికి అధికారికంగా 15 మంది లిస్టు రావడం జరిగిందన్నారు.200 యూనిట్స్ కరెంట్ బిల్లు ఇబ్బందులు ఉన్నవారు గ్రామంలో ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారని తెలిపారు. గ్రామీణ స్థానిక సమస్యల పరిష్కారానికై మండల వ్యాప్తంగా ప్రజలను సమీకరించి మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రంజిత్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయ కులు కార్యకర్తలు పిజగన్, ఈర్లపల్లి యాదయ్య,శ్యాంసుందర్, నారాయణ, బాలమణి, హంసమ్మ, చంద్రమ్మ, లక్ష్మమ్మ, సుల్తానా బేగం, ఎండి అస్మద్దీన్, మైముదా, ఎండి అలీమ్, ఈసా, ఎండి కలిముల్లా పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ప్రభుత్వ దావకానలు ఇద్దరు రోగులకు చాలా ఇష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా చేసినట్లు సూపరింటెండెంట్ డా. సంపత్ కుమార్ తెలిపారు. సోమవారం విలే కరుల సమావేశంలో రోగులతో కలిసి మాట్లాడారు.కోటకదిర గ్రామానికి చెందిన 45 సంవత్సరాల వయసు గల లక్ష్మమ్మ కడుపునొప్పితో ఆస్పత్రి లోని జనరల్ సర్జరీ విభాగంలో ఫిబ్రవరి 25 న చేరినట్లు వెల్లడించారు. ఆమెకు తగిన పరీక్షలు నిర్వహించి కడుపులో కంతి ఉందని గుర్తించి ఈనెల 12వ తేదీన ఆమెకు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి కంటిని తొలగించినట్లు పూర్తి ఆరోగ్యంతో సోమవారం డిశ్చార్జ్ అవుతుందన్నారు. ఈ శాస్త్ర శిక్షకు ప్రైవేటు ఆసుపత్రిలో అయితే రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు . ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఈ సర్జరీ చేసినట్లు వెల్లడించారు. జనరల్ సర్జరీ శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్య బృందంలో డా. మాధవి, అనస్థీషియా విభాగాధిపతి వారి వైద్య బృందం, డా. గాయత్రి, అసోసియేట్ ప్రొఫెసర్, డా. రహీమ్ , డా. జగన్, డా. వంశి, డా. సాయి చరణ్, డా. విజేత పాల్గొన్నారు అని తెలిపారు. అలాగే కరీంనగర్ జిల్లాకి చెందిన 42 సంవత్సరాల ఇషయ్య అనే వ్యక్తి చెవి ఇన్ఫెక్షన్తో ఈఎన్‌టి విభాగంలో చేరితే విభాగాధిపతి రోగికి కావాల్సిన పరీక్షలు నిర్వహించగా చెవి వెనకాల ఎముక భాగంలో ఇన్ఫెక్షన్ ఏర్పడి అది బ్రెయిన్ వరకి వ్యాప్తి చెందిందని గుర్తించి. 12.న అత్యంత అరుదైన శస్త్ర చికిత్స ని ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ శస్త్ర చికిత్సలు డా. శ్రీకాంత్, డా. వైష్ణవి, డా. రమేష్, పాల్గొన్నట్లు వెల్లడించారు. శస్త్ర చికిత్సకు 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని, అలాంటి శస్త్ర చికిత్సను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఇలాంటి ఎన్నో అధునాతన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు టి. సాగర్



నవ తెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నీరు అందక పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలంలో వివిధ గ్రామాలలో యాసంగి పంటగా వరి, టమాట, వంకాయ, పశు గ్రాసము తదితర పంటలు సాగు చేస్తున్న రైతుల పంటలు వందలాది ఎకరాలు నీరు అందక ఎండిపోతున్న విషయం సీపీఐ(ఎం) జిల్లా ప్రతినిధి బృందం నిన్న పరిశీలించి రైతులతో ప్రత్యక్షంగా చర్చించడం జరిగిందన్నారు.హన్వాడ మండలంలోని యారోన్ పల్లి,తిరుమలగిరి,మునిమోక్షం,అమ్మాపూర్, అంబటోని పల్లి, కొనగట్టుపల్లి గ్రామాలలోని రైతులతో చర్చించగా గత సంవత్సరము సాగు చేసుకున్న మేరకే ఈ సంవత్సరము సాగు చేశామన్నారు. కానీ ఈ సంవత్సరం బోరు బావులు ఎండిపోయి నీరు అందించడం లేదని వారు తెలిపారు.సాగుకు ఒక ఎకరాకు 20వేల నుంచి 30 వేల రూపాయల వరకు ఖర్చు చేశామని వారు తెలిపారన్నారు.ఖర్చులో భాగంగా ఎకరానికి పెట్టిన పెట్టుబడి కూడా రైతుకు భారంగా అయిందని వారు తెలిపారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ రైతుల పరిస్థితి పరిశీలించడానికి ఒక టీంను గ్రామాలకు పంపాలని, ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 25 వేలు, వాణిజ్య పంటకు ఎకరాకు 50వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. , మరికొన్ని గ్రామాల్లో పశుగ్రాసం కోసం సాగు చేసుకున్న జొన్న పంట కూడా ఎండిపోయిందని, కూరగాయలు పండించే రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం గతంలో ప్రకటించిన పెట్టుబడి సాయం కూడా వెంటనే రైతులందరికీ అందించాలని వారు అన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ.రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లెగోపాల్, జిల్లా నాయకులు ఎ.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి

నవతెలంగాణ-మహమ్మదాబాద్/గండీడ్

ఉమ్మడి గండీడ్ మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుందని రెండు మండలాల రెవెన్యూ అధికారులు, పోలీసులు పట్టించుకోవడంలేదని సోమవారం ఉమ్మడి గండీడ్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.గత15 రోజుల నుంచి ఉమ్మడి గండీడ్ మండల పరిధిలో పగిడ్యాల్, రంగారెడ్డిపల్లి,ధర్మాపూర్,అన్నారెడ్డిపల్లి వాగుల నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.రెవెన్యూ అధికారులు సిసి రోడ్లకు ఇసుక పర్మిషన్ ఇచ్చారని సాకుతో గవర్నమెంట్ కట్టాల్సిన డీడీలు ఒక్కొక్క గ్రామానికి 5 ట్రిప్పులు డీడీలు కట్టి 9 గంటల నుంచి 5 గంటల వరకు పర్మిషన్ ఉన్నా రాత్రి పగలు ఇష్టారాజ్యంగా అక్రమ రవాణా చేస్తున్నారని తెలిసి కూడా మాకు ఎలాంటి సంబంధం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. మహమ్మదాబాద్ మండల పరిధిలో అయ్యప్పగుడి దగ్గర మట్టిని తీసి ఇబ్రహీంబాద్ వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొన్ని వందల ట్రిప్పులు టిప్పర్ లా ద్వారా అక్రమ రవాణా చేస్తుంటే కూడా అధికారులు పట్టించుకోలేరు,అక్రమ రేషన్ బియ్యం రవాణా కూడా జోరుగా సాగుతుందని అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కలెక్టర్ కు విన్నవించుకున్నారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, మాజీ సర్పంచ్ లు వెంకటరామిరెడ్డి, నీలేష్,రాములు, నాయకులు రాజ్ కుమార్ రెడ్డి,రామ్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



నవతెలంగాణ-వనపర్తి

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్ల క్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు జి.వెంకటేశ్వర్లు, యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి కలెక్టర్ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యా దుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 43 ఫిర్యాదులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి : ఎస్పీ గిరిధర్



నవతెలంగాణ-ఆత్మకూర్

చదువుతో పాటు క్రమ శిక్షణ అలవర్చుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులకు సూచించా రు. సోమవారం అమరచింత ప్ర భుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో నిర్వహించిన వార్షికోత్స వానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని ఉన్నత చదువులు చదవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ శివకుమార్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం అంగన్‌వాడీల సమ్మె



సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు

నవతెలంగాణ- వనపర్తి

తమ హక్కుల సాధన కోసం వనపర్తి జిల్లాలోని అంగన్‌వాడీలు సోమవారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట ధర్నా చౌక్‌లో 48 గంటల సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడి అండ్‌హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శారద, నారాయణమ్మ, మాట్లాడుతూ ప్రతినెల మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని, ఐసిడిఎస్‌ను నిర్వీయం చేసే పీఎం శ్రీ పథకాన్ని రద్దు చేయాలని, ఈ నిధులను ఐసిడిఎస్ మొబైల్ అంగన్వాడీ సెంటర్లను రద్దుచేసి ఐసిడిఎస్ సేవలను పాత పద్ధతిలోని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని అమలు చేసే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందు పరిచిన హామీ ప్రకారం 18 వేలు వేతనం పెంచాలని, పీఎఫ్ సౌకర్యం కల్పిం చాలని, మినీ నుండి మేయిన్ అంగన్వాడి అయిన 4000 మంది అంగన్వాడి టీచర్లకు పది నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సమానంగా మే నెల అంగన్వాడీలకు సెలవులు ఇవ్వాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, బీఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఐసిడిఎస్‌కు సంబంధం లేని పనులు చేయించకూడదన్నారు. గతంలో చేసిన 24 రోజుల సమ్మె వేతనం వెంటనే చెల్లించాలని, అంగన్వాడీ లందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాజు, పుట్ట ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎస్.రమేష్, కవిత, రమాదేవి,జ్యోతి, నాగేంద్రమ్మ, సంధ్యారాణి, విజయమ్మ, గోవిందమ్మ, సుగుణ బాయ్, రాజేశ్వరి, సంగీత, భారతి,రేణుక, శారద, వెంకటేశ్వరమ్మ, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలోఎస్పీ రావుల గిరిధర్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 మంది నుంచి అర్జీల స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ఎస్సై, సిఐలకు ఫోన్ ద్వారా వివరించారు. ప్రజలు నిర్భయంగా, ఎలాంటి పైరవీలు లేకుండా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, తమ సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలన్నారు. భూ ఫిర్యాదులు ఐదు, పరస్పర గొడవలు మూడు, భార్య భర్తలకు సంబంధించినది ఒక్క ఫిర్యాదు అందినట్లు ఎస్పీ తెలిపారు.

తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల లేఖ



లేఖలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-పెబ్బేరు

మండలంలోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యుడు పలుస శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు పరీక్షల సమయంలో విద్యార్థులకు ప్రశాంత వాతావరణం కల్పించాలంటూ సోమవారం తల్లిదండ్రులకు లేఖలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి వద్ద విద్యా ర్థులు చదువు తున్నపుడు టీవీ పెట్టడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడడం తగ్గించాల ని, చదివేటప్పుడు గమనిస్తుండాలని, పాఠశాలకు రెగ్యులర్‌గా పం పించాలని ఈ నెల రోజులు పిల్లలకు పొలం పనులు, ఇంటి పనులు చెప్పకండని సూ చించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు బాబు స్వ రాజ్యంరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బాలమ్మ, మొహినొద్దీన్, ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, ఇందిరమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు, పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటా పాటలతో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. అనంతరం ఇదే పాఠశాలలో పదవి విరమణ పొందిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు దూది కొండారెడ్డి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు , పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రఘు, తూంకుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, సంపత్రావుపల్లి, సంగినేనిపల్లి పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీ నాగరాజు, గ్రామస్తులు నాగిరెడ్డి, వంక గోపాల్ పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల ప్రత్యేకాధికారిగా ప్రవీణ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీపాద, మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణికి రక్తదానం



నవతెలంగాణ- వనపర్తి

ఆత్మకూర్ మండలానికి చెందిన గర్భిణి సరోజమ్మ గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆమెకు కావాల్సిన రక్తం బ్లడ్ బ్యాంకులో బ్లడ్ దొరకకపోవడంతో ఆమె కుటుంబ సభ్యుల యువశక్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. దీంతో ఫౌండేషన్ సభ్యులు రక్తదానం చేసినట్లు యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గొబ్బూరు నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నవీన్, రక్తదాత నాగరాజు, ల్యాబ్ టెక్నీషియన్స్ రమేష్, లక్ష్మి, మహమ్మద్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18వేల వేతనం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు
- తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల ధర్నా



వనపర్తి తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు

నవతెలంగాణ-వనపర్తి

ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుచ్చమ్మ, సునీత డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం వనపర్తి తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు రూ.18వేల వేతనం ఇవ్వాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బడ్జెట్లో ప్రవేశపెట్టాలన్నారు. ఆశ వర్కర్లందరికీ ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని, పారితోషకం లేని పనులను ఆశ వర్కర్లతో చేయించరాదని డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల19 కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం కూడా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నందిమల్ల రాములు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు బాలకృష్ణమ్మ, చిట్టెమ్మ భాగ్య, సునీత, కవిత తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో..



మదనాపురంలో తాసీల్దార్‌కు వినతి పత్రమిస్తున్న ఆశా కార్యకర్తలు

మదనాపురం: తాసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలు ధర్నా నిర్వహించి తహసీల్దార్ అబ్రహం లింకన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తు న్నారని వారికి ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ఆశలకు రూ.18వేల వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు భరోసా

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ- వనపర్తి

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు శిక్షణ, సహకారం అందించి సాధారణ పిల్లలకు సమానంగా తీర్చిదిద్దడమే భవిత కేంద్రం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో ఉన్న భవిత కేంద్రంలో విద్యాశాఖ, సమగ్ర శిక్ష, అలింకో సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉచితంగా ట్రైసైకిల్స్, వీల్‌చైర్స్, వినికిడి పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై 69 మంది పిల్లలకు ఉపకరణాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు భవిత కేంద్రంలో శారీరకంగా బలహీనమైన పిల్లలకు ఫిజియోథెరపీ ద్వారా, వినికిడి సక్రమంగా లేని పిల్లలకు వినికిడి పరికరాలు, ప్రత్యేకమైన బోధన ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భవిత కేంద్రానికి ఏమేమి అవసరాలు ఉన్నాయో నివేదిక సమర్పిస్తే, మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. పంపిణీ చేస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు ట్రై సైకిల్స్ అందించడానికి ముందుకు వచ్చిన అలింకో సంస్థను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, భవిత కేంద్రం అధికారి యుగంధర్, మండల విద్యాశాఖ అధికారి మద్దిలేటి, తహసిల్దార్ రమేష్‌రెడ్డి, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ చేసుకోకపోతే ఇబ్బందులే

అనుమతి లేని, అనధికార లే అవుట్లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోకపోతే ఇబ్బందులు తప్పవని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఎల్ఆర్ఎస్ పేమెంట్ల అంశంపై అదనపు కలెక్టర్ యాదయ్యతో మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని మున్సిపాలిటీల పరిధిలో అనుమతి లేని, అనధికార లే అవుట్లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. అనధికారిక ప్లాట్లను రెగ్యులరైజ్ చేయించుకోకపోతే భవిష్యత్తులో వాటిని అమ్ముకోవడానికి కూడా అవకాశం ఉండదని అన్నారు. కాబట్టి అనుమతిలేని ప్లాట్లను తక్షణమే ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోవాలని సూచించారు. ఇప్పటికే రూ.1000 కట్టి ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ వార్డు ఆఫీసర్ల ద్వారా ఫోన్ కాల్స్ చేసి తెలియజేయాలని, నోటీసులు పంపించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ఫోన్ చేసినపుడు ఎల్ఆర్ఎస్ ప్రయోజనాల గురించి వారికి వివరించాలన్నారు. అదేవిధంగా, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్లను సైతం వేగవంతం చేయాలని, బకాయి దారులకు నోటీసులు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. నెలాఖరులోపు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

- గ్రామంల్లోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



ధర్నాలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ అమరచింత మండలం నందిమాల్ల గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు రమేష్, కురుమూర్తి, అజయ్, రవి మాట్లాడుతూ నందిమల్ల గ్రామపంచాయతీలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు 750 మంజూరు చేసినా నేటికీ ఏ ఒక్కరికి ప్రొసీడింగ్ ఇచ్చి నిర్మాణం చేసుకోవాలని చెప్పలేదన్నారు. పక్కనే జూరాల ప్రాజెక్టు ఉన్నా తాగేందుకు నీళ్లు రావడంలేదన్నారు. వెంటనే తాగునీరు సరఫరా చేయాలని పంచాయతీ సెక్రటరీని డిమాండ్ చేశారు. నందిమల్లకు మంజూరైన మూడు బోర్లను గ్రామ అధికార పార్టీ నాయకులు వెనక్కి పంపిచారని దీన్ని బట్టి నందిమల్ల గ్రామ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదన్నారు. అర్హులైన లబ్ధిదారు లకి ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కుర్మన్న, ఆంజనేయులు, నారాయణ, ముకుందా, మైబు, మునె ప్ప, తదితరులు పాల్గొన్నారు.

గాయపడ్డ ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదుకోవాలి

- గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య నాయక్



ఫీల్డ్ అసిస్టెంట్‌ను పరామర్శిస్తున్న బాల్యనాయక్

నవతెలంగాణ-పాన్‌గల్

అడవి పంది దాడిలో గాయపడ్డ ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్యా నాయక్‌ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాల్యానాయక్ అన్నారు. మండల పరిధిలోని వల్లభాపురం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్యానాయక్ రెండు రోజుల క్రితం అడవి పందుల దాడిలో గాయపడాడు. విషయం తెలుసుకున్న బాల్య నాయక్ సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులవద్దకు వెళ్లిన ఫీల్డ్ అసిస్టెంట్ మాస్టర్‌లో కూలీల పేర్లు , సెల్ ఫోన్‌లో కూలీల ఫోటోలు డాటా నమోదు చేసుకుని వస్తుండగా అడవి పంది దాడి చేయడంతో ఆయన చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయన్నారు. దీంతో ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారన్నారు. విధి నిర్వహణలో గాయపడి నాలుగు రోజులు కావస్తున్నా ఉపాధిహామీ అధికారులు పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేయకపోవడం దారుణమన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఫీల్డ్ కుటుంబం దయనీయ స్థితిలో ఉందని, నాలుగు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో వైద్య ఖర్చులకు డబ్బులు లేక అప్పు చేసి చికిత్స చేయించుకుంటున్నారన్నారు. మెడికల్ బిల్లులు చెల్లించి ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాన్ని ఆదుకోకపోతే గిరిజన, కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. బాధితుడిని పరామర్శించిన వారిలో గిరిజన సంఘం నాయకులు బాబు నాయక్ తదితరులు ఉన్నారు.

రైతులను కాపాడలన్న చిత్తశుద్ధి, ధ్యాస ప్రభుత్వానికి లేదు

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా మండల కేంద్రం పరిధిలోని పెద్దగూడెం తండాలో గిరిజన రైతు జూలనాయక్ వేసిన 3ఎకరాల వరిపంట కరెంట్ కోతలతో సరియైన నీళ్ల లేక ఎండిపోయిన పంటను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిత్యం కేసీఆర్‌ను నిందించడం తప్పా రైతులను, ప్రజలను ఆదుకోవాలన్న ధ్యాస, స్పృహ,చిత్తశుద్ధి లేదని అన్నారు. రైతులు సాగునీళ్ల లేక, కరెంట్ కోతలతో, రైతు బంధు రాక హరిగోసా పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం 3ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని చెప్పడం బూటకమని ఇందుకు నిదర్శనం జులనాయక్ అన్నారు. ఈ రాష్ట్రంలో 3ఎకరాల లోపల భూమి ఉన్న రైతులకు కెసిఆర్ ప్రభుత్వం రైతు బంధు ఇస్తే 67లక్షల 30వేల ఎకరాల రైతులు లబ్ధి పొందారని అన్నారు. ఈ ప్రభుత్వం లెక్కల ప్రకారం 3 ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని అంటున్నారు. వాళ్ల లెక్కల ప్రకారమే 58 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇస్తే మిగతా 9లక్షల 30వేల ఎకరాలకు వివిధ కారణాలతో రైతు బంధు ఎగ్గోట్టినారని అని అన్నారు. జూలా నాయక్ కుమారుడు కుమారుడు హైదరబాద్‌లో ఆటో నడుపుతూ జీవనం సాగించారని ప్రభుత్వం ఫ్రీ బస్సు పథకంతో అతని బ్రతుకు రోడ్డుమీద పడిందని భార్యతో కలసి వరి సాగు చేస్తే కరెంట్ కోతలతో ఎండిపోయిందని రాష్ట్రవ్యాప్తంగా రైతుల దీనస్థితి ఈ విధంగానే ఉందని ప్రభుత్వం ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థిక మంత్రి, కరెంట్ మంత్రి,వ్యవసాయ మంత్రి సమన్వయంతో పని చేసిఉంటే 448 మంది రైతుల ఆత్మహత్యలు జరిగేవా అని ప్రశ్నించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మాణిక్యం, ధర్మా నాయక్, కృష్ణా నాయక్, చిట్యాల.రాము, చంద్రశేఖర్,నారాయణ్ నాయక్, టీక్య నాయక్, రూప్లా నాయక్, తదితరులు ఉన్నారు.

నీటి సంరక్షణపై అవగాహన



నవతెలంగాణ -మదనాపురం

మండలంలోని కొన్నూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నీటి సంరక్షణ, వృక్ష సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 85 శాతం నీరు కేవలం వ్యవసాయ రంగానికి ఉపయోగిస్తున్నామన్నారు. వృక్షాలు అంతరిస్తే ప్రాణవాయువు భూమిపై ఉండదన్నారు. వివిధ రకాల విత్తనాలు , మొక్కలకు ఎరువులు ఎలా వాడాలి, నీరు ఎలా అందించాలో వివరించారు.ఈ కార్యక్రమంలో అగ్రి ప్రొవిజన్ ఆపరేషన్ మేనేజర్ విద్య శ్రీ,యూనివర్సల్ విష్ సంస్థ రాష్ట్రీయ ఆవిష్కార సప్తహ 2024 -25 కార్యక్రమానికి వనపర్తి జిల్లాలోని ప్రతి మండలం నుండి మూడు పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందన్నారు.. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు రవికిరణ్, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు పాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ- వనపర్తి

పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం చంద్రశేఖర్ రెడ్డిని పరామర్శించారు. ఆయన బాధితుడు చంద్రశేఖర్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జీఎంఆర్ చొరవతో గ్రామాల అభివృద్ధి

నవతెలంగాణ -మదనాపురం

ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి చొరవతో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు, అజ్జకోలు గ్రామ మాజీ వార్డు సభ్యులు తోకల రవి అన్నారు. మండలంలోని అజ్జకొలు గ్రామంలోని దళిత వాడకాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్,అజ్జకొలు గ్రామ కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ భూమి వల్ల రోడ్డు అభివృద్ధి చెందడం లేదు..!

-అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

రెండు జిల్లాలకు అనుసంధానంగా ఉన్న రోడ్డు అభివృద్ధి విషయంలో ఫారెస్ట్ భూమి అడ్డకిగా మారిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కడ్తాల్ నుంచి మక్తమాదారం తలకొండపల్లి తదితర గ్రామాల మీదుగా కుర్మ గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి కొంత భాగం రెండు లైన్ల రహదారిగా మారిందని మాదారం సమీపంలో ఉన్న ఫారెస్ట్ భూమి వల్ల రోడ్డు అభివృద్ధి చెందడం లేదని ఆయన సభ దృష్టికి తెచ్చారు. దాదాపు 1.5 కిలోమీటర్ల రహదారి పొడవున ఫారెస్ట్ ల్యాండ్ ఉందని రోడ్డు విస్తరణకు ఫారెస్ట్ అధికారులు అనుమతి ఇస్తే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు అవకాశం ఉంటుందని సభదృష్టి తెచ్చారు. అటవీ శాఖ మంత్రి స్పందించి రోడ్డు విస్తరణకు అనుమతులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ శ్రీశైలం రహదారిపై వాహనాల రద్దీపరితంగా పెరగడం వల్ల ఈ రోడ్డు అభివృద్ధి చేస్తే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. కల్వకుర్తి నియోజకవర్గం లో ఇప్పటికే రోడ్ల అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు.

ఐదో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మాదిగలకు పూర్తిస్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో న్యాయం జరిగే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ కోడేరు మండల అధ్యక్షులు మిద్దె కృష్ణయ్య ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా ఈరోజు మాదిగలను రోడ్ల మీద టెంటు వేసుకుని కూర్చునే స్థాయికి తీసుకువచ్చిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి దక్కిందన్నారు. కార్యక్రమంలో బిఎస్‌జేఏసి నాగర్‌కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు ఆది సోమనాథ్, పూలే-అంబేద్కర్ జాతర కోడేరు మండల అధ్యక్షులు మిద్దె రామకృష్ణ, దళిత కోడేరు మండల సీనియర్ నాయకులు జోగు నాగ శేషయ్య, యాప చెట్టు లాలు, బొట్టు వెంకటస్వామి, కేశపాగ శ్రీహరి, వీరపాగ కృష్ణయ్య, భాస్కర్, ఆది శరత్ బాబు, ఆది మూడిండ్ల బాలకృష్ణ, మిద్దె నగేష్, బొమ్మగల చంద్రయ్య, మిద్దె ఆటోరాజు, మిద్దె రామకృష్ణ, ఖానాపురం రాములు, చిట్టిగాల్ల బాలరాజ్, పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

కోడేరు మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో శివాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండితులు రాఘవేంద్ర శర్మ, శివకుమార్ శర్మ , అదే విధంగా గ్రామస్తులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆది శ్రీను, ఆది దర్గయ్య, ఆది అర్జునయ్య, ఆది కురుమయ్య, ఆదిశేషయ్య, ఆది బుడ్డయ్య, వడ్డే రామ లక్ష్మణ్ భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని చేగుంట గ్రామంలో సోమవారం జగదీష్ జ్ఞాపకార్థం సందర్భంగా నేతాజీ యూవజన సంఘము ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కోసం ప్యాడ్, పెనులు, పెన్సిలు, రబ్బర్, స్కేల్, షార్ప్‌నర్లు అందజేశారు.ఈ సందర్భంగా దాత గాలి రాజు మాట్లాడుతూ దాతల సహాయాన్ని విద్యార్థులు వినియోగించుకొని కష్టంతో కాక ఇష్టంతో చదివి 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి తమ పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ప్రోత్సాహక మాజీ ఉపసర్పంచ్ గాలి రాజు నేతాజీ యూవజన అధ్యక్షులు రాములు, గొసుల శ్రీశైలం, మల్లేష్, నరసింహ పరుశరామ్ శ్రీనివాసులు తదితరులు

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకొని ఈనెల 21 తేదీ నుంచి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు పెన్నులు పెన్సిల్ ఫ్యాడ్ కంబాక్స్ మరికొంత ఎగ్జామ్‌కి సంబంధించిన వస్తువులను సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ రాజేశ్వరరావు సోమవారం విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శివరాజేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలోని 10వ తరగతి చదువు తున్న విద్యార్థిని విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తేవాలని అలాగే ఈసారి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎవరైతే మండల మొదటి ర్యాంక్ తెచ్చుకుంటారో వారికి 10 వేల రూపాయలు నగదును బహుమతిగా అందచేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివ రాజేశ్వర రావు మాజీ ఎంపీటీసీ నారాయణరావు యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, బోడ శేషయ్య బోయ కురుమయ్య ఎస్ ఆంజనేయులు, కే.నగేష్, రామూర్తి, వడ్డెసత్యం, సీ.కృష్ణ, బి.మల్లేష్, పి.నాగరాజు, రమణ, ఎస్.మల్లేష్, బోయరాజు, బోయఖాసిం, మల్లేష్, శివ దౌడరాజు, పాఠశాల చైర్మన్ భారతమ్మ డీలర్ మల్లేష్, డి.రాము మరియు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అనూష మృతి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు యాదవ్ సతీమణి అనూషతో తన స్వగ్రామమైన పెద్ద కారుపాముల నుంచి వనపర్తి పట్టణానికి కుటుంబ సభ్యులతో కలిసి బైక్ పై వెళ్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు కిందపడి అనూష అక్కడికక్కడే మృతి చెందింది. అతనికి అతని కుమారునికి గాయాలు అయ్యాయి. ఇట్టి విషయం తెలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు కుమారుడు జూపల్లి అరుణ్, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తో కలిసి సోమవారం మెరుగు రాజునివాసానికి వెళ్లి మృతురాలు అనూష భౌతిక కాయానికి పూలమా లవేసి నివాళులర్పించారు. వీరితోపాటు పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, మాజీ సర్పంచులు వి.సత్యం, పగడాల చిన్నయ్య, ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, ఎంపీటీసీలు రవికుమార్, దండు నరసింహ, శశికళ శివశంకర్, ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల చంద్రయ్య, గుమ్మకొండ రమేష్, సలీం, శంషు, మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ఓసీలకు అవకాశం ఇవ్వాలి

నవతెలంగాణ- వెల్దండ

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రాజీవ్ యువవికాసం పథకంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతతో పాటు నిరుపేదల ఓసీలకు అవకాశం కల్పించాలని రాచూరు గ్రామ నాయకులు బిక్కరి సురేష్ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓసి కమ్యూనిటీలోని సైతం నిరుపేదలకు రుణాల అందించి ఆర్థికంగా చేతన ందించాలని కోరారు. ఓసిల్లో కూడా దారిద్రరేఖకు దిగువన చాలామంది ఉన్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం వారిని గుర్తించి ఓసిల్లోని నిరుపేదలకు కూడా రుణాలు మంజూరు చేయాలని వారు కోరారు.

పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ - చారకొండ

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఈవో రమేష్ కుమార్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు జీవితంలో తొలిమెట్టని క్రమశిక్షణతో విద్య విలువలని, మెలకువలని ఉపాధ్యాయుల నుండి నేర్చుకోవాలని 10 పాయింట్లతో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని లక్ష సాధనతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం భగవాన్ ఉపాధ్యాయ బృందం కమలాకర్, రాజేందర్, గీత, ఉమాదేవి, లలిత, వెంకట్ రెడ్డి, యాదగిరి, అంజయ్య రామ్ భిక్షం, బాలాజీ, జైపాల్, జంగయ్య, రామకృష్ణ,నరసింహ శ్రీధర్ పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా అనిల్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న ఎంతోమంది అభాగ్యులకు పేదల ఆపద్బాంధవుడు, జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అనిల్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి గోవింద్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఊర్కొండ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెరగపోగు చిన్న వెంకటయ్య(48) రోడ్డు ప్రమాదంలో అర్ధాంతరంగా మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు శ్రీనివాసు యాదవ్ ద్వారా విషయం తెలుసుకున్న జననేత, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం కింద 5వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు గోవిందు శ్రీనివాస్ యాదవ్, హరీష్, వర్పు ఆంజనేయులు, శివానంద్ యాదవ్, గణేష్, బంగారు, రాజుపవన్, మల్లయ్య, పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి..!

-కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

మార్చి 19న ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ల లో శితులకు జనాభా తమాషా ప్రకారం నిధులు కేటాయించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సోమవారం జరిగిన డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు కోసం బడ్జెట్ సరిపడా నిధులు కేటాయించాలనిడిమాండ్ చేశారు. నిరుద్యోగులకు 12 లక్షలు రూపాయలతో అంబేద్కర్ అభయహస్తం ఇస్తామని ప్రకటించి ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఏటా దళితుల కోసం 7500 అంబేద్కర్ అభయా స్కీం కింద ఇస్తామని మాట నిలబెట్టు కోలేదని, దళితులకోసం మూడు కార్పొరేషన్లు నియమిస్తామన్నమాట నిలబెట్టుకోలేదని అన్నారు.అర్హులైన పేద దళితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల అశోక్, వంగూరు మండల కమిటీ ఉపాధ్యక్షులు సదగోడు వెంకటయ్య, నాయకులు శ్రావణ్ కుమార్, మల్లె పోగు రాజేష్, శివ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం: సీపీఐ(ఎం)



పెంట్లవెల్లిలో..

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమి ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని సుధాకర్ రైస్ మిల్ ఆవరణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా రిలే దీక్షలను ప్రారంభిస్తూ పర్వతాలు మాట్లాడుతూ మండల కేంద్రంలో గత సంవత్సరం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సర్వే నెంబరు 22, 27 లో గుడిసెలు వేసుకుని దాదాపు 40 రోజుల పాటు ఆందోళన పోరాటాలు నిర్వహించామని ఆర్డిఓ కార్యాలయం దగ్గర పాదయాత్ర నిర్వహించి ఆర్డిఓకు, మండల ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశామన్నారు.నేటికి ఆ సమస్య పరిష్కారం కాలేదన్నారు. కుటుంబాలు పెరుగుతాయి ఇళ్లస్థలాలు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ చాలీచాలని వేతనాలతో పూట గడవని పరిస్థితిలో కిరాయి ఇళ్లలో ఉంటూ కిరాయిలు చెల్లిస్తూ తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదర్కొంటునారన్నారు. ప్రభుత్వం 20 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమిని నేటికీ ఇళ్లస్థలాలకు పంపిణీ చేయలేదని వారన్నారు. రేక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు దుర్భరమైన జీవనం గడుపుతున్నారని తక్షణమే ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకుల డి ఈశ్వర్,మండల నాయకులు హనుమంతు, కురుమయ్య, శ్రీనివాసులు,తిమ్మ స్వామి,, పసుపులలక్ష్మి, , చెన్నమ్మ, గోవిందమ్మ శివమ్మ, బాలస్వామి, వెంకట స్వామి, వెంకటమ్మ, సీతమ్మ లక్ష్మి, ఈశ్వరయ్య, సరస్వతి, చెన్నమ్మ బొజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

- ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలి
- సీపీ౦ఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి పర్వతాలు, సీపీఐ(ఎం) నాయకులు

మహబూబ్‌నగర్ డెస్క్ : కోడేరు మండలంలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సీపీఐ(ఎం) కోడేరు మండల కార్యదర్శి పి నరసింహ ఆరోపించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మండలంలో ఈనెల 2 నుండి 16వ తారీకు వరకు గ్రామాల్లో సర్వేలు నిర్వహించి ప్రజల సమస్యలను అధ్యయనం చేశామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రైతులందరికీ రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటిస్తున్నప్పటికీ గ్రామాలలో చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వెంకటమ్మ పి రవి, కాకుం వెంకటయ్య,శివశంకర వరప్రసాద్ మండల నాయకులు డి శివయ్య, మరాటి వెంకటయ్య, వి రాజేష్ లతోపాటు ప్రజాసంఘాల నాయకులు కోంద్రావుపల్లి రాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్, కృష్ణయ్య, కోడేరు,కొంద్రావు పల్లి, జనంపల్లి, తీగలపల్లీ, రాజాపూర్ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండల పరిధిలో రామాపురం గ్రామంలో





సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివవర్మ రామాపురం శాఖ కార్యదర్శి బత్తిని రాజు లు మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అలాగే ప్రభుత్వ భూమి కొంతమంది కబ్జాలు చేసుకుంటున్నారు. అట్టి భూమిలో ఇంటి స్థలాలు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ గ్రామ రైతుల సమస్యలను పరిష్కరించాలని వారన్నారు లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వాళ్ళ ఈ సందర్భంగా అన్నారు కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు రవి, బాలు, చంద్రయ్య, శివ, కురుమయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు

వంగూరు : జిల్లా వ్యాప్త సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో ఉన్న స్థానిక సమస్యలపై సర్వే చేయడం జరుగుతుందని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి తెలిపారు.అందులో భాగంగానే వంగూరు మండలం సర్వారెడ్డిపల్లి తాండాలో సర్వే చేయగా అనేక సమస్యలు గిరిజన తాండావాసులు సీపీఎం పార్టీ దృష్టికి తీసుకువచ్చారు.ఎండాకాలంలో ప్రజలకు కావాల్సింది ముఖ్యంగా మంచినీళ్లు ఈ తాండాలో మంచినీటికి నానా అవస్థలు పడుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని తాండావాసులు అన్నారు. తాండా ప్రజల యొక్క సమస్యలను తీర్చాలని తహసిల్దార్ మురళీమోహన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.రుణమాఫీ, రైతు భరోసా, రైతులకు అందించాలని కోరారు. రేషన్ కార్డు లేకపోవడం వలన సంక్షేమ పథకాలకు దూరమవు తున్నామని తాండావాసులు తెలిపారు. రేషన్ కార్డులు వెంటనే పరిష్కరించాలని కోరారు.

అంగన్వాడీలకు కనీస వేతనంరూ. 18వేలు ఇవ్వాలి: సీఐటీయూ

నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం అంగన్వాడీ యొక్క హామీ ఇచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని 48 గంటలకు సమ్మెకు దిగారు..ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు 18000 వేతనం ఇస్తామని కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 14 మాసాలవుతున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని ఆయన అన్నారు.. అందులో భాగంగా అంగన్వాడీల మొబైల్ సెంటర్ ల పేరుతో నూతన జాతీయ విద్యా విధానం పేరుతో అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి పూనుకున్నదని దీనివల్ల శిశు మరణాలు పెరిగి బాలింత మరణాలు పెరిగే అవకాశం ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

అంగన్వాడీల 50 రెండేళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో పోరా టాలు నిర్వహించి సాధించుకున్న 13వేల వేతనాన్ని అవహేళన చేసే విధంగా అధికారులు మాట్లాడుతున్నారని జీతం ఇస్తున్నామని పేరుతో అంగన్వాడిల పట్ల అధికారులు చిన్న చూపు చూస్తున్నారు అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.. మరొకవైపు అంగన్వాడీలకు గ్రాటిటీ చెల్లించాలని కోర్టులు తీర్పులిస్తే అమలు చేయని పాలకులు అంగన్వాడీలకు నిధులు తగ్గించి అంగన్వాడి వ్యవస్థనే విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నదని ఆయన సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం బడ్జెట్లో వెంటనే నిధులు పెంచి వారి సమస్యలు పరిష్కరించాలని లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ ప్రభావతి రజియా సుచిత్ర జయమ్మ,అంజనమ్మ ,రంజాన్, బి.సుగుణ, అలివేల,వెంకటమ్మ ,భాగ్యమ్మ ,విజయలక్ష్మి, యాదమ్మ, కృష్ణవేణి అనిత ,విజయలక్ష్మి, పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనంరూ.18వేలు ఇవ్వాలి : సీఐటీయూ



కొల్లాపూర్‌లో..

నవతెలంగాణ - కొల్లాపూర్

ఆశావర్కర్ల కు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు, డి.ఈశ్వర్ కోరారు. సోమవారం ఆశ వర్కర్లకు ఫిక్స్ విత్తనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో భరత్ కుమార్ కి వినతి పత్రాన్ని ఇవ్వడంజరిగింది.ఈ సందర్భంగా పర్వతాలు ఈశ్వర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ తో పాటు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివ లీల, గౌరమ్మ, వెంకటమ్మ, వక్కుల, మల్లికాంత, సునీత, మల్లికాంత, గీత, జ్యోతి, పార్వతమ్మ, పుష్పలత, పెంట్లవెల్లి పి ఎస్ సి పరిధిలోని ఆశ వర్కర్లందరూ పాల్గొన్నారు

బల్మూరు : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18000 ఇవ్వాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. . నెలకు కనీసం 18 వేల రూపా యలు ఫిక్స్ వేతనం పక్క రాష్ట్రాలలో ఇస్తున్న మాది రిగా ఇవ్వాలని అన్నారు. కార్యక్ర మంలో కేవీపీఎస్ నాయకులు మధు ఆశా వర్కర్ యూని యన్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీ, ప్రమోదమ్మ,రాధ,యాదమ్మ,జయమ్మ,అలివేల తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరి ంచాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం సీఐటీయూ అనుబంధం ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహి ంచారు. కల్వకుర్తి తాసిల్దార్ ఇబ్రహీం గారికి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు ,ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రఫికసుల్తానా, కార్యదర్శిసుభద్ర, భాగ్యలక్ష్మి, అంజమ్మ, సరోజ ,హుస్సేనమ్మ శైలజ ,సదాలక్ష్మి, హసీనా ,చంద్రమ్మ, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో..

తెలకపల్లి : ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్ అన్నారు. సోమవారం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశ కార్యకర్తలతో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.కనీస వేతనం 18000 రూపాయలు,ఉద్యోగ భద్రత,రిటైర్మెంట్ బెనిఫిట్స్, లెప్రసీ పెండింగ్ డబ్బులు చెల్లించాలని వారు కోరారు.లేని పక్షంలో ఈ నెల 19వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతా మని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మం డల ఆశా వర్కర్ల నాయకులు పుష్ప ,స్వప్న , కురు వమ్మ, లక్ష్మమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : ఆశా వర్కర్స్ యూని యన్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్య ంలో బిజినపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో వినతి పత్రాన్ని ఇచ్చారు.ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు వసుంధర కృష్ణవేణి జయమ్మ అలివేల పార్వతి శ్రీదేవి విజయనిలా వెంకటమ్మ భాగ్యమ్మ తిరుపతమ్మ కృష్ణవేణి ఆశ వర్కర్లందరూ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18 వేలు ఫిక్స్ వేతనం చెల్లించే తీర్మానం చేయాలని, ఆశ వర్కర్ల చేత అదన పనులు చేయించిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఈవో శ్రీనివాసులకు ఆశా వర్కర్లు వినతి పత్రాన్ని అందజేశారు. అక్కడి నుంచి ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం తాసిల్దార్ జీ.కే మోహన్ కు వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి కళావతి, పిహెచ్ సి మండల ఆశా వర్కర్ల అధ్యక్షురాలు రాణి, వర్షిత, హసీనా, నీలమ్మ శారద, శకుంతల, సుకన్య, సునీత, భాగ్యమ్మ, కురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

చారకొండ : మండల కేంద్రంలోని ఆశావర్కర్ల లెప్రసీ సర్వే పైసల బకాయిలు చెల్లించాలి. మూడు సర్వేల పైసల బకాయిలు చెల్లించాలని చారకొండ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. అలాగే 18 వేల స్థిరమైన వేతనం కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో వాలియా, విద్యా రాణి, శివలీల,సత్యవతి, అలివేలు,యాదమ్మ రజియా, సుమలత పాల్గొన్నారు



ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం 18వేలు కనీస వేతనం నిర్ణయించి ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉప్పునుంతల మండల తహసిల్దార్ ప్రమీల, డిప్యూటీ తహసిల్దార్ పరుషు నాయక్ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూని యన్ కార్యకర్తలు గెల్వమ్మ, వెంకటమ్మ, సుగుణమ్మ , సీఐటియు మండల కార్యదర్శి చింతల. నాగరాజు, సీఐటియు మండల నాయకులు పానుగంటి. చిన్న రవి తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ :వైద్యానికి శాఖలో ఆశా కార్యకర్తలు గా పని చేస్తున్న కార్మికులు సోమవారం వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్‌కు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వెల్దండ మండలంలోని ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊరుకొండ : గ్రామాలలో ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి పనిచస్తూ.. సర్వేల పేరుతో ఆశా కార్యకర్తలతో బిట్టిచాకి చేయిస్తున్న ప్రభుత్వం ఆశలకు పనికి తగ్గ వేతనం 18వేలు ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి డిమాండ్ చేశారు. సోమవారం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. ఊరుకొండ తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు అనుబంధం ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి,ఊరుకొండ డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో ఆశ వర్కర్స్ యూనియన్ ఊరుకొండ మండల కార్యదర్శి నర్మద, జంగమ్మ, మంజుల, చెన్నమ్మ అమృత, భాగ్యలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.



బల్మూరులో..

ఆవాజ్ మైనారిటీల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎండి సలీం ఎన్నిక

నవతెలంగాణ కొల్లాపూర్

నాగర్ కర్నూల్ జిల్లా ఆవాజ్ మైనారిటీల సంక్షేమ సంఘం జిల్లా నూతన కన్వినింగ్ కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.డి.జబ్బార్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ ఖాన్ ఆధ్వర్యంలో నూతన కన్వినింగ్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కన్వీనర్ గా ఎండి సలీంను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా వహీద్‌ఖాన్ జమాలుద్దీన్ సలీం, హమీద్ ఖాదర్, మహబూబ్, ఖజామైనుద్దీన్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

బాలికలు ప్రతిభతో ఏ లక్ష్యమైనా సాధ్యం : డీఈఓ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

బాలికలు తమ ప్రతిభను పట్టుదల, నిరంతర శ్రమ, దృఢసంకల్పం పెంపొందించుకుంటే, జీవితంలో ఏ లక్ష్యమైనా సాధించగలరని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. సోమవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ ఓ రమేష్ కుమార్ మాట్లాడుతు బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీల లక్ష్యం అని, అందుకు అనుగుణంగానే జిల్లా కేజీబీవీల్లో చదువుతున్న బాలికలు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని, మరింత ప్రతిభను చాటేలా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అవసరమని అన్నారు. కస్తూరిబా పాఠశాలలో బాలిక విద్యాభివృద్ధికి పాఠశాలలుగా అభివృద్ధి చెందుతున్నట్లు డిఇఓ తెలిపారు. ప్రతి సంవత్సరం 100 శాతం ఫలితాలను సాధిస్తున్న ఈ కేజీబీవీ, ఈ ఏడాది కూడా అదే విజయాన్ని కొనసాగించాలని డీఈఓ ఆకాంక్షించారు.అనంతరం వివిధ క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపించిన బాలికలకు మెమెంటో అందజేశారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినిలకు పెన్నులు, ప్యాడ్లను డీఈవో అందజేశారు. పదో తరగతి పరీక్షలను మంచిగా రాసి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కస్తూరిబా బాలిక విద్యాలయ విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలిక విద్యాభివృద్ధి అధికారిని శోభారాణి, టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని సుజాత, కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

జన హృదయ నేత జన్మదిన వేడుకలు..

- బిజెపి రాష్ట్ర కార్యదర్శి శాంతికుమార్.

నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్ కర్నూల్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఊరుకొండ మండలం నర్సంపల్లి గ్రామ మాజీ సర్పంచ్, జన హృదయ నేత డాక్టర్ వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఊరుకొండ మండలం నర్సంపల్లి గ్రామ మాజీ సర్పంచ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ జన్మదినం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి శాంతి కుమార్, తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ తుల్లావిజేందర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలాత్రిపుర సుందరి దేవి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి ఓల్డ్ సిటీ కార్పొరేటర్ చంద్రశేఖర్‌జీ, షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వర్ధన్ రెడ్డి, వాగులు దాస్ నిరంజన్ గౌడ్ గారి పుట్టినరోజు సందర్భంగా పూలమాలలు శాలువాలతో సత్కరించి ఆశీర్వది ంచారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు నిరంజన్ గౌడ్ రాజకీయ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ యువ నాయకులు టీ.అరవింద్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు రాజశేఖర్, మండల ఎస్సీ మోర్చ అధ్యక్షులు గడ్డం మహేందర్, బీజేపి సీనియర్ నాయకులు తాడెం చిన్న, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలి

నవతెలంగాణ-తెలకపల్లి

పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలని ప్రముఖ సైకాలజిస్ట్ శ్యాం ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించడానికి ప్రతి సబ్జెక్టుకు సమయం కేటాయిస్తూ ప్రణాళిక బద్ధంగా చదవాలని ఒత్తిడిని అధిగమించేందుకు యోగ ధ్యానం, లోతైన శ్వాస తీసుకోవాలని ఆరోగ్యం కోసం మంచి పోషకాహార పదార్థాలు తీసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని విద్యార్థులు సానుకూలంగా ఉండాలని తమ విజయాన్ని దృశ్యమానం చేసుకోవాలని పరీక్షలు బాగా రాస్తున్నట్టు ఊహించుకోవాలి వ్యూహాలు అనుసరించడం ద్వారా పరీక్షల నుంచి ఒత్తిడి తగ్గించుకోవచ్చని వారు సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ గౌడ్, అతిథులు రమేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదులను ఎస్పి యోగేష్ గౌతమ్ స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై 9 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారంగా పరిశీలించ వలసిందిగా ఆయా సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐ, ఎస్ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఎలాంటి ఆవేశాలకు లోను కారదని ఫిర్యాదు దారులకు సూచించారు. బాధితులు తీసుకు వచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగు తున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

ఉపాధి హామీ సమస్యలను పరిష్కరించాలి

- తె.వ్య.కా.సం. రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రాములు



నవతెలంగాణ - నారాయణపేట

గ్రామీణ ఉపాధి హామీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వార్స్, వన సేవకుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో మొక్కల పెంపకంలో ప్రధాన పాత్ర వహిస్తున్న వాచర్స్, నర్సరీల్లో పనిచేస్తున్న వన సేవకులకు రోజు వేతనం రూ.600లు ఇవ్వాలని, పర్మినెంట్ జాబ్ కార్డ్స్ ఇవ్వాలన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత క్రమంగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తి వేయాలనే కుట్రలో భాగంగా నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. బీజేపీ కుట్రలు అర్థం చేసుకోకపోతే నిరంతరం మోస పోతూనే ఉంటామని అన్నారు. తెలంగాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ వేసవిలో ఎండలు తీవ్రతరం అవుతున్నాయని, పని ప్రదేశాల్లో నీడ కోసం టెంట్లు, మంచినీళ్లు, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈజీఎస్ పీడీ మొగులప్ప కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాలప్ప, శివ కుమార్, భింషన్, మొగులప్ప, భాస్కర్, అశోక్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్య నేరం

- మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ నరసింహులు



నవతెలంగాణ - క్రిష్ణా

బాల్యవివాహాలు చట్టరీత్య నేరం అని మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ నరసింహులు అన్నారు. సోమవారం మండలంలోని కుసుమూర్తి గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహం చట్టాలపై అవగాహన పెంపొందిస్తూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లి చేసుకోవాలని, బాల్య వివాహాలు చట్ట రీత్య నేరమని , అమ్మాయిలను రక్షిద్దాం .. అమ్మాయిలను చదివిద్దాం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ చదువుకునే విధంగా చూడాలన్నారు. విద్య కోసం ప్రభుత్వాలు అనేక సౌకర్యాలని కల్పిస్తున్నాయని, ఎటువంటి అనుమానాలున్నా పిల్లల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1089 పనిచేస్తుందన్నారు. సోషల్ మీడియా దుష్ప్రభావాలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, నేటి సమాజంలో విద్య ఆవశ్యకత శారీరకంగా మానసికంగా దృ ఢంగా ఉండాలని అన్నారు. అనంతరం అనిత మాట్లాడుతూ తల్లిద ండ్రులు తమ పిల్లలకు క్రమ శిక్షణ, విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్న పిల్లలను బాల కార్మికులుగా తయారు చేయకుండాగా విద్యవంతులుగా చేయాలని భేటీ బచావో బేటి పడావో పథకం ముఖ్య ఉద్దేశం లింగ నిష్పత్తి పెంచడానికి ప్రతి అమ్మాయిలను అబ్బాయిలను ఇద్దరినీ సమానంగా చూడా లని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మాయిలకు ప్రవేశ పెట్టిన సుకన్య సమృద్ధి యోజన, మిషన్ వాత్సల్య, లేబర్ కార్డు తదితర పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనే యులు అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు దేవేంద్రప్ప, శరణప్ప, కృష్ణ మహిళలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నాగరత్న ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ మనోరంజని, రిటైర్డ్ జీహెచ్ఎం సుదర్శన్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పదో తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణత సాధించి పాఠశాల మండలానికి మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, జీవితం లో ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని సాధించాలన్నారు. హెచ్ఎం నాగరత్నమ్మ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలని , నైతిక విలువలను అల వర్చుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆ యా సబ్జెక్టు లకు సంబంధించి పరీక్షలను భయం లేకుండా, నిర్భయంగా ఎలా రాయాలో విద్యార్థులకు పలు సూచన తెలిపారు. తరువాత 6 నుంచి 10 వ తరగతి వరకు తరగతుల వారీగా ఫస్ట్ ర్యాంక్ సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు బెస్ట్ స్టూడెంట్స్ అవార్డులు జ్ఞాపికలు అందించారు. ఎక్కువ శాతం అటెండన్స్ సాధించిన విద్యార్థులకు బెస్ట్ అటెండన్స్ అవార్డులను బహుకరించారు. అనంతరం పాఠశాలకు నిత్యం ఉచిత నీటి సరఫరా చేసిన అన్వర్ ను , స్పోర్ట్స్ డ్రెస్ దాత భీమ్ రాజ్ ఫౌండేషన్ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ చైర్మన్, ఉపాధ్యాయులు ఎం నరసింహయ్య, అమరేష్, శివశంకర్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, భారతి, అంజలి, అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



ప్రజావాణికి 30 ఫిర్యాదులు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి 30 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత నిస్తూ సత్వరమే పరిష్కరించాలని అధికా రులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ల కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడి సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవిన్యూ బెన్ షాలం, ఆర్.డీ.ఓ. రాంచందర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలి : సీఐటీయూ

నవతెలంగాణ - నారాయణపేట

ఆశా వర్కర్లకు కనీస వేతనం రు.18 వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ హాజరై మాట్లా డుతూ పారితోషకం పేరుతో ఆశావర్కర్లను వెట్టి చాకిరీకి గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అసె ంబ్లీ సమావేశాల్లోనే ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ. 18 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టులు ఇవ్వాలన్నారు. ప్రతి ఆదివారం పండగ సెలవులలో సెలవు దినాలుగా అమలు చేయాలన్నారు. ఎంతో పని ఒత్తిడితో పని చేస్తున్న ఆశలకు కనీస వేతనం అమలు చేయకపోవడం దారుణమని విమర్శించారు. పారితోషకంతో సంబంధం లేని అనేక పనులు ఆశాలకు అప్ప జెపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతకుముందు అర్బన్ హెల్త్ సెంటర్ నుం చి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రంను ఉప తహసీల్దార్ రామకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు రాధిక, నర్మద, నాగమణి, లక్ష్మి అనురాధలతో పాటు 80 మంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మక్తల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు బాలింతలకు పిల్లలకు అనేక సేవలందిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుటలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఆశా వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నదన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన ఆశల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందు మేం అధికారంలోకొస్తే ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించి ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ అసెంబ్లీ సమావేశంలోనే ఆశార్కర్లకు కనీస వేతనం పెంచాలని ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వా లని డిమాండ్ చేశారు. హెల్త్ ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు చెల్లిం చాలని, ఇస్తున్న పారితోషకాల్లో సగం పెన్షన్ నిర్ణయిం చాలని, కర్ని పి హెచ్ సి పరిధిలో ఆశా వర్కర్ల లెప్రసి 2022 నుంచి 2025 పెండింగ్ బిల్లులు చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ నాయకురాలు గోవిందమ్మ, అమీనా బేగం, యశోద, ఇందిరా, అనిత, పార్వతమ్మ, వెంకట్ లక్ష్మి, వెంకటమ్మ సుజాత, పద్మలక్ష్మి, రసీదాబేగం 80 మంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశావర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ప్రమోషన్ పీఎఫ్ ఈ ఎస్ ఐ ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ నరహరి , ఆశా వర్కర్లు మాట్లాడుతూ ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశల కు ఏఎన్ఎం పోస్టుల లో ప్రమోషన్ కల్పించాలని, వే యిటేజి మార్కులు వెంటనే నిర్ణయించాలని డిమాండ్ చేశారు . ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనం తో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని, ఆరు నెలలు మెడికల్ సెల వులు ఇవ్వాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఆశావర్కర్లకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చు రూ50000 ఉత్త ర్వులు జారీ చేయా లన్నారు. ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకురావా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు జైనబీ, బాలమణి , శివమ్మ , లక్ష్మి , పద్మ , మణెమ్మ , హాజమ్మ, రేణుక , తిప్పమ్మ , రేణుక , అనిత , సురేఖ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మరికల్

ఆశావర్కర్‌ల ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలో సోమవారం తహసీల్దార్ అనిల్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయంపై అధికారులకు తెలియపరుస్తా నని తెలిపారు. అనంతరం ఆశా వర్కర్లు శశికళ, అనురాధ మాట్లాడుతూ తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటీయూ)ఆదేశాల మేరకు ..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం తమ మేనిఫెస్టో ఆశ వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన వాటి లో ఏ ఒక సమస్య కూడా ప్రభుత్వ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్ వేతనం, నిర్ణయించాలని, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశాలకు ఏఎన్ఎంను పోస్ట్‌లో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, 15 రోజుల సమ్మె హామీలు ప్రభుత్వం తన మేనిఫెస్టో పొందుపరిచిన హామీలు అమలు చేయాలన్నారు. ఆరు నెలల పీఆర్సీ ఏరి యాస్ వెంటనే చెల్లించాలని పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆశా వర్కర్లు శశికళ, అనురాధ, కవిత, వెంకటేశ్వరి అంబికా ,ఆశాబీ, భారతి సుజాత తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..



మరికల్‌లో..



మక్తల్‌లో..



ఊట్కూర్‌లో..

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : సీఐటీయూ

- సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా, వంటావార్పు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ఎదుట సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు మార్చి 17, 18 తేదీలలో 48 గంటల పాటు ధర్నా వంటావార్పు కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ.వెంకట్రామరెడ్డి, బాల్‌రామ్, తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రా ములు, జిల్లా కార్యదర్శి గోపాల్, బాలప్ప హాజరై ప్రసంగించారు. ఐసీడీఎస్ నిర్వీర్యం చేసి సీఎం శ్రీ మొబైల్ సెంటర్లను ఎన్ఈపీలను వెంటనే ఉపసం హరించుకోవాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు గత ప్రభుత్వ ప్రస్తుత ప్రభుత్వాల హామీలు, కోర్టు తీర్పులు గ్రాట్యూవిటీ అమలు చేసి పెర్మనెంట్ చేయాలని అన్నారు. మినీ అంగన్వాడీ టీచర్లకు పది నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని అన్నారు. అంగన్వాడీలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు ఒక లక్ష పెన్షన్ విధా నం అమలు చేయాలని కోరారు. అంతకు ముందు అంగన్వాడీలు బతుకమ్మ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం భగత్‌సింగ్ : పీడీఎస్‌యూ, పీవైఎల్



నవతెలంగాణ - నారాయణపేట

భారతదేశ స్వాతంత్రం కోసం, బ్రిటిష్ ప్రభుత్వం అమలు చేసిన అణిచివేత, దోపిడీ, దౌర్జన్యాలకు, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్ రాజ గురు, సుఖదేవుల ఉద్యమ స్ఫూర్తి నేటి విద్యార్థి, యువతరానికి భగత్‌సింగ్ ఆదర్శం అని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో భగత్ సింగ్ 94వ వర్ధంతి వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ మానవ చరిత్ర పుటలు తిరగేస్తే చార్వాకులు, స్పార్టకస్ వంటి ఉజ్వల తారలు ఉన్నతమైన ప్రగతిశీల ప్రయో జనాల కోసం ప్రాణాలర్పించారని, ప్రపంచ స్థాయిలో చేగువేర ,ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్య వాదుల కబంధ హస్తాల్లో అమరులయ్యారని అదే కోవలో భారత ఉపఖండంలో భగత్ సింగ్, రాజ గురు, సుఖ దేవ్‌లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరితీయ బడ్డారని భగత్‌సింగ్ తన సహచరులు కలలుగన్న సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తి నిస్తుందని అన్నారు. భారత దేశాన్ని పట్టిపీడిస్తున్న సామ్రాజ్య వాదానికి, పెట్టుబడిదారు వ్యవస్థకు, మతోన్మాదం, కుల తత్వాలకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి, యువ తరం, ప్రజలు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిం చాలని, దేశంలో మోడీ ప్రభుత్వం కుహనా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అను సరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సభలను జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ ఉపా ధ్యక్షుడు సలీం, పీడీఎస్‌యూ మహ బూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మారుతి, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ , పీవైఎల్ జిల్లా నాయకులు శ్రీకాంత్, రాము, పీడీ ఎస్‌యూ జిల్లా నాయకులు సాగర్ , రాజు , నాయ కులు విష్ణు ,గణేష్, రాహుల్, మహేష్, రాకేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

- కేసు నమోదు

నవ తెలంగాణ - ఊట్కూర్

అక్రమంగా రేషన్ బియ్యం వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యంలో పట్టుకొని కేసు నమోదైన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది . రెవెన్యూ శాఖ అధికారి కాళప్ప తెలిపిన వివరాలు ప్రకారం..వివరాలు ఇలా ఉన్నాయి.. ధన్వాడ గ్రామానికి చెందిన వ్యాపారస్తుడు కంచె బాలరాజ్ తన సొంత వాహనం టీఎస్ 06 యు బీ 0038 లో కొత్త పల్లి నుంచి అక్రమంగా రేషన్ కార్డుదారుల నుంచి పీడీఎఫ్ బియ్యంలో కిలో పది రూపాయలు చొ ప్పున కొనుగోలు చేసి మొత్తం ప్లాస్టిక్ బస్తాలు 13 అందులో మొత్తం దాదాపు 6:05. క్వింటలు తీసుకొని వస్తుండగా మార్గ మధ్యంలో అదుపులోకి తీసుకొని ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కంచి బాలరాజ్ పై 6 ఏ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాహనంపై అధి కారుల నుంచి ఆదేశాలు వచ్చే వరకు పోలీస్ స్టేషన్‌లోనే ఉంటుందని పేర్కొన్నారు.



ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ హైస్కూల్లో సోమవారం స్వపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ ఆఫీసా ఫిర్దౌస్, ప్రిన్సిపాల్ బి.నంద కిషోర్, చైర్మన్ పి.భువన్, కలెక్టర్ ఏ. నవ్యత, డీఈవో ఎస్.అంజన్ ప్రసాద్ రెడ్డి, ఎంఈఓ ఆకుల జస్వంత్ ముదిరాజ్, పీఈటీలు ఫర్హాన్, అహసన్ ఆఫర్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పీ.ఉమా మనోహర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు వివిధ శాఖల అధికారులుగా విధులు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి , ప్రీ ఫైనల్ పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను ప్రారంభించాలి

- తె.వ్య.కా.స జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు



గట్టు : పై గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని తెలం గాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు కోరారు. సోమవారం గట్టు మండ లంలోని గొర్లఖాన్ దొడ్డి బలిగెర ఆరగిద్ద గ్రామాలలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో సర్వే నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గ్రామాలలో ఉన్న ఉపాధి కూలీల కోసం పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గట్టు మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి, గంగిమాన్ దొడ్డి, తారాపురం గ్రామాలలో ఉపా ధి హామీ పనులు ఇంకా ప్రారంభించలేదని అన్నారు. గ్రామాలలో ప్రజలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి హామీ అధికారులు ప్రజలు పనులకు హాజరయ్యేటట్టు అవగాహన కల్పించాలని కోరారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పోస్టల్ అధికారులు ఉపాధి హామీ అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. ఉపాధి హామీలో అనేక సంస్కరణలు తీసుకురావడం వల్ల కూలీలు ఉపాధి హామీ పనులకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్టు, తాగడానికి నీరు, గడ్డపార, తట్ట ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం.. ప్రతి ఉపాధి కూలీకి రూ.12 వేలు ఇవ్వాలని కోరారు .ప్రస్తుతం ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోయే అవ కాశం ఉందని, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, కూలీలకి రోజుకు రూ.600లు, ఏడాదికి 200 రోజులు పని కల్పించాలన్నారు. కేంద్ర బడ్జెట్‌ను సవరించి ఉపాధి కూలీల జనాభాకు అనుగుణంగా నిధులు బడ్జెట్లో కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశలాలలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు వాగ్దానాలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని అన్నారు. ఏప్రిల్ 15 వరకు జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలపై సర్వే చేయడం జరుగుతుందని సర్వే సందర్భంగా గుర్తించిన సమస్యలపై దశలవారీగా ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చ రించారు. అనంతరం బలిగెర గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులుగా భీమన్న, ప్రధాన కార్యదర్శిగా రామ్‌ఖుషి మరో 10 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

వడదెబ్బ నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వడదెబ్బకు ముందస్తుగా తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ప్రజలకు సూచించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే వాల్‌పోస్టర్లను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోజూ తగినన్ని నీళ్లు తాగడం, నేరుగా ఎండవేడిమి తాకకుండా జాగ్రత్తలు పాటించడం ముఖ్యమని చెప్పారు. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకూడదని, ఈ సమయంలో శారీరక శ్రమ అవసరమైన పనులను నిర్వహించకూడదని, బయటకు వెళ్లే అవసరం ఉంటే తల కప్పుకునే విధంగా గుడ్డలు, టోపీలు, గుడ్డ మఫ్లర్లు వాడాలని సూచించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య వంట చేయకూడదని, ఎందుకంటే ఈ సమయంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటాయన్నారు. లేత రంగుల నూలు దుస్తులు ధరించడం, ఆల్కహాల్, మత్తుపదార్థాలు తీసుకోవడం మానుకోవడం అవసరమని పేర్కొన్నారు.అధిక మసాలా ఉన్న ఆహారం తినకుండా, పోషకతత్వంతో కూడిన తేలికపాటి ఆహారం తీసుకోవాలన్నారు. శుభ్రమైన తాగునీటినే ఉపయోగించాలని, కూల్‌డ్రింక్స్,అధిక చక్కెర ఉన్న పానియాలు, కాఫీ,టీ వంటి పానీయాలను తగ్గించాలని సూచించారు. ఆసుపత్రుల్లో గ్రామాల్లో ఆశా వర్కర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నందున, అవసరమైన వారు ఉపయోగించుకోవాలని సూచించారు. తీవ్రమైన వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, సంబంధిత వ్యక్తిని వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు , ఆర్డీవో శ్రీని వాసరావు ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి సిద్దప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శుద్ధమైన నీటిని అందించాలి..

జిల్లాలో నీటి నాణ్యతను నిరంతరం పరీక్షించి, శుద్ధమైన నీరు ప్రతి ఒక్కరికీ చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ఎస్ -27 లో జిల్లా గ్రామీణ నీటి విశ్లేషణ ప్రయోగశాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ ప్రయోగశాలలో ఇన్‌స్ట్రుమెంటేషన్ ల్యాబ్, మైక్రోబయాలజీ ల్యాబ్, కెమికల్ అనాలిసిస్ ల్యాబ్, ట్రైట్రేషన్ ప్రాసెస్ తదితర విభాగాలను పరిశీలించారు. నీటి నాణ్యతను శాస్త్రీయంగా విశ్లేషించే విధానం, నీటిలో హానికరమైన సూక్ష్మజీవులు, రసాయనాల స్థాయిని గుర్తించేందుకు అందుబాటులో ఉన్న పరికరాల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు శుద్ధమైన తాగునీరు నిరంతరం అందించేందుకు, నీటి నాణ్యతను ఖచ్చితంగా పర్యవేక్షించే లక్ష్యంలో జేజేఎం మార్గదర్శకాలు అనుసరిస్తూ, ఎన్ఏబీఎల్ అక్రిడిటేషన్‌కు అనుగుణమైన ప్రమాణాలతో జిల్లా స్థాయి నీటి నాణ్యత ప్రయోగశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా తాగు నీటి నమూనాలను శాస్త్రీయంగా విశ్లేషించి, అందులోని రసాయనాలు , సూక్ష్మజీవుల కాలుష్య స్థాయిలను ఖచ్చితంగా గుర్తించవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో బోరు బావులు, ఓపెన్ బోర్లు, చేతి పంపులు, పబ్లిక్ వాటర్ సప్లై (పీడబ్ల్యూఎస్) మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను నిరంతరం పరీక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి, అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శుద్ధమైన తాగునీరు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. అంతకుముందు ఐడీఓసీ సముదాయంలో ప్రజలు, కార్యాలయ సిబ్బందికోసం తాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. కార్యాలయాన్ని సందర్శించే ప్రజలు, ముఖ్యంగా ప్రజావాణి వంటి కార్యక్రమాలకు హాజరయ్యే ప్రజలు వేసవి తాపానికి ఇబ్బంది పడకుండా, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు , ఆర్డీవో శ్రీనివాసరావు, డీపీఓ నాగేంద్రం, మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే..

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ టీ. శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 10 ఫిర్యాదులు డీ .ఎస్పి వై మొగిలయ్య, ఆయా సర్కిల్ అధికారుల సమక్షంలో స్వీకరించి అధికారులకు తగు సూచనలు చేయడంతో పాటు ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందు పరుస్తూ ఏ మేరకు.. పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని తెలిపారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ - గట్టు

మండల పరిధిలోని హిందువాసి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. నరసింహ ఆధ్వర్యంలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కలెక్టర్‌గా, డీఈవోగా, ఎంఈఓ గా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులను నిర్వహించారు. మరికొందరు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదులలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు వీడుకోలు సమావేశం నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు మాట్లాడుతూ ఇన్ని రోజులు ఇదే పాఠశాలలో చదివి ఇప్పుడు వెళ్లిపోతున్నందుకు ఎంతో బాధాకరంగా ఉందన్నారు. ఉన్నత చదువులకు వెళుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

- ప్రజావాణికి 30 దరఖాస్తుల స్వీకరణ
- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఆర్డీఓ శ్రీనివాసరావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వెట్టి చేసినందుకు ప్రతిఫలంగా ఇచ్చిన 12 ఎకరాల భూమిని వెంటనే దళితులకు ప్లాట్లుగా చేసి పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై సర్వేలో భాగంగా సోమవారం రెండవ రోజు ఇండోర్ స్టేడియం, స్మృతి వనం, మార్నింగ్ వాకర్స్ సీనియర్ సిటిజన్స్, గంజిపేట, రైల్వే గేట్ వీధులలో ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం, స్మృతి వనంలలో మార్నింగ్ వాకర్స్ సీనియర్ సిటిజన్స్ వ్యాయామం చేసే విద్యార్థులు యువకులకు తాగడానికి మంచినీళ్లు కూడా లేవని, ఇండోర్ స్టేడియంలో వాటరింగ్ చేయకపోవడంతో దుమ్ము,ధూళితో ఇబ్బంది పడుతు న్నామని, మరుగుదొడ్లు ఉన్నప్పటికి నిరుపయోగంగా ఉన్నాయని, ఇండోర్ స్టేడియం సెట్టర్‌లను వేలం ద్వారా టెండర్లు నిర్వహిస్తే వచ్చే ఆదాయంతో స్టేడియం అభివృద్ధికి ఉపయోగపడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్నప్ప టికీ జిల్లా కేంద్రంలో వరుస దొంగతనాలు జరుగు తున్నాయని, ఇటీవల కాలంలో జరుగుతున్న యువకుల పరస్పర నిరంతర ఘర్షణలవల్ల భయాందోళనలకు లోనవుతున్నామని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, జిల్లా కేంద్రంలో అదనంగా రెండు క్రీడా స్టేడియాలను నిర్మించాలని తమ దృష్టికి తీసుకువచ్చినట్టు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పరిమిరెడ్డి కుంటలో ప్రస్తుత ఎస్టీ బాలుర వసతి గృహం వెళ్లే దారిలో గతంలో వెట్టి చాకిరీ చేసినందుకు ప్రతిఫలంగా గంజిపేట దళితులకు 12 ఎకరాల భూమిని కేటాయించారని, 458 సర్వే నంబర్‌లో నాటి ప్రభుత్వం ఇచ్చిందని, సర్వే చేసి భూమిని ప్లాట్లుగా చేసి పంపిణీ చేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అధికార యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. దళిత యువత ఉపాధి లేక ఆర్థిక స్తోమత కరువై పెట్టుబడి లేక ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నామని, తమకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా , బ్యాంకులు గానీ స్వయం ఉపాధికి రుణాలు అందిస్తే సొంతంగా నిలదొక్కు కుంటామని చెప్పారు . శివాలయం నుంచి పైకి వెళ్లే వీధిలో నీరు సక్రమంగా రావడం లేదని, వచ్చే నీరు సైతం అపరిశుభ్రంగా వస్తుందని తెలిపారని, పారిశుద్ధ్య కార్మి కులను తగినంతగా నియమించకపోవడం వల్ల డ్రైనేజీలు సక్రమంగా తీయడం లేదని, తరచూ ఫాగింగ్ చేయకపోవడంతో సాయంత్రం ఆరు దాటితే దోమల కారణంగా



అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అర్హులైనప్పటికీ వృద్ధాప్య , వితంతు పింఛన్లు అందడం లేదని తమ దృష్టికి తీసుకొచ్చినట్టు చెప్పారు. కొన్ని వీధులలో సింగల్ డ్రైనేజ్ కాలువలు ఉన్నాయని , డబల్ డ్రైనేజీలు నిర్మించాలని కోరారని పేర్కొన్నారు. రెండవ రైల్వే గేట్ నుంచి బిరెల్లి చౌరస్తా వరకు రోడ్లకు మరమ్మతు చేయకపోవడం వల్ల, అంతర్గత సీసీ రోడ్లు లేకపోవడంతో విపరీతమైన దుమ్ము ధూళి వస్తున్నాయని అన్నారు. కొన్ని చోట్ల వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు . డ్రైనేజీలను నిర్మించకపోవడంతో మురుగు రోడ్డుపై నిలు స్తున్నదని తమ దృష్టికి వచ్చిందన్నారు. అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో భీమేష్, అనిల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలి : సీఐటీయూ

నవతెలంగాణ -జోగులాంబ గద్వాల /ధరూర్

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. సోమవారం గద్వాల, ధరూరు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18000 ఫిక్స్ వేతనాలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ మాతా, శిశు మరణాలు తగ్గిస్తూ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచుతున్న ఆశా వర్కర్లు డిమాండ్ చేస్తున్న న్యాయబద్ధమైన ఫిక్స్ వేతనాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఐ టీయూ ఆధ్వర్యంలో చేసిన పోరాటాల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకుండా ఆశాలపై అదనపు పనిభారాలు మోపుతున్నారని, దీంతో ఆశాలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రసూతి సెలవులు కల్పిస్తామని హామీ ఇచ్చిందని , ఇప్పటికీ ఇచ్చిన హామీలకు సంబం ధించిన ఉత్తర్వులు జారీ చేయ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రసూతి సెలవుల అమలుకు నోచుకోని దౌర్భాగ్య స్థితిలో ఆశాలు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఆశా వర్కర్ల శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీ చేస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేసేంతవరకు ఫిక్స్ వేతనం రూ.18000 నిర్ణయిం చేంతవరకు ఉద్యమిస్తామన్నారు. బుధవారం జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమానికి జిల్లాలోని ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.


జోగులాంబ గద్వాలలో..

అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌లకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆశావర్కర్స్ యూ నియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మమ్మ , నాయకులు సునీత, నర్సింగమ్మ , లక్ష్మి , నాగప్రమీల, రామా బాయ్ , అభేధా, శ్వేత , జయలక్ష్మి , శ్రీదేవి, సుజాత , లక్ష్మి పుష్ప , నరసమ్మ పారిజాతం ,సుజాత,సీఐటీయూనాయకులుమోష పాల్గొన్నారు.

నవ తెలంగాణ - గట్టు

తెలంగాణ రాష్ట్రం పనిచేస్తున్నటువంటి ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ సీఐటీయూ పిలుపులో భాగంగా గట్టు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ మాట్లాడుతూ గతంలో ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి ఎన్నికలున్నాయి.. ఎన్నికల తర్వాత కచ్చితంగా వచ్చే ప్రభుత్వం సమస్యల పరిష్కారకు కృషి చేస్తుందని హామీ ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆశాల కనీస వేతనం అమలు చేస్తామని, దీంతో పాటు పని భారం తగ్గించి ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పిస్తామని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత , పెండింగ్‌లో ఆరు నెలల ఏరియర్స్ చెల్లించాలని , ఆశాలకు ప్రమాద బీమా ఐదు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సరస్వతి, ఆశావర్కర్లు శశికళ , సుజాత , శ్రీదేవి, గోవిందమ్మ , పద్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అలంపూర్

రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆశా వర్కర్లు అలంపూర్ తహసీల్దార్ మంజుల కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.నరసింహ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆశ వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదని, అసెంబ్లీ సమావేశాల్లోనైనా వారి సమస్యల పై చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి పని భారము తగ్గించాలని, పిఎఫ్, ఏఎస్ఐ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు చిట్టెమ్మ, శివలింగమ్మ, శ్యామల, జయమ్మ, మంజుల, నాగలక్ష్మమ్మ, మమత పాల్గొన్నారు.


అలంపూర్‌లో..


గట్టులో..


ధరూర్‌లో..

వర్గపోరుతో అభివృద్ధికి నోచుకోని నడిగడ్డ

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అధికార కాంగ్రెస్ పార్టీ నడిగడ్డ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా వర్గపోరుతో నడిగడ్డ ప్రాంతాన్ని కాంగ్రెస్ పార్టీ స్థానిక శాసనసభ్యులు, పార్టీ పెద్దలు నాశనం చేస్తున్న దృశ్యం కనువిప్పుగా మారిందని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. సోమవారం పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నడిగడ్డ ప్రాంతంలో ఉన్న గద్వాల నియోజకవర్గ సమస్యలను అధికార పార్టీ దృష్టికి తీసుకెళ్లకుండా అభివృద్ధిని గద్వాల శాసనసభ్యులు, పార్టీ పెద్దలు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నడిగడ్డ రైతులు పంటలు వేసుకున్నా ఇప్పటివరకు సాగునీరు అందించకుండా రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా సమస్యను పరిష్కరించకుండా ఇక్కడి కాంగ్రెస్‌నాయకులు వర్గపోరుతో కొనసా గుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అప్పటి ప్రభుత్వంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీకి గురవుతున్నా అట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేసి రైతుల ఉసురు పోసుకుంటున్నారని, ఇప్పటికీ అదే లీకేజీతో సాగునీరందించ లేని దుస్థితిలో కొనసా గుతున్నారన్నారు. 99 ప్యాకేజీ, 104 ప్యాకేజీ కాంట్రాక్టర్ గా ఎమ్మెల్యే ఉన్నారని , అట్టి పనులను ఎందుకు పూర్తి చేయడం లేదో జిల్లా ప్రజలు కూడా స్థానిక ఎమ్మెల్యేని అడగాల్సిన అవసరం ఉందని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే నిజంగా కాంగ్రెస్‌లో ఉన్నట్లయితే ముఖ్యమంత్రితో ఎందుకు ఈ నియోజకవర్గ సమస్య లను ప్రస్తావించడం లేదో తెలపాలని, లేదా ప్రతి పక్షంలో ఉన్నట్లయితే ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెం బ్లీలో ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదో సమాధానం చెప్పాలని అన్నారు. గతంలో అనేక మంది రైతులు వేల ఎకరాలను కోల్పోతే, నష్టాల ఊబీలో కూరుకుపోతున్న రైతన్నలకు మేలు చేయకుండా సమస్యలను పరిష్కరించకుండా, రైతులు ఆవేదనను పట్టించుకోకుండా కేవలం ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తున్నారన్నారు. కాంట్రాక్టర్లు మీరే అయినప్పటికీ ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు లేని దుస్థితి నెలకొందని, నడిగడ్డలో విద్యా వైద్యం, అభివృద్ధిపై పెడచెవిన పెడుతున్నారని, ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదని,



నియోజకవర్గంలో అసమర్థత పాలనలో కొనసాగుతుందని, కేవలం అధికారం, డబ్బు, ఇసుక,మట్టి మాఫియాపై ఉన్న ధ్యాస ప్రజల సంక్షేమంపై లేదని తేల్చి చెప్పారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీకి గురవుతున్నా సమస్యను పరిష్కారం చేయాల్సిన నాయ కులు పట్టింపు లేకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులను, జిల్లా ప్రజలను నిండా ముంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, గట్టు, మల్దకల్ మండల అధ్యక్షులు బలరాం నాయుడు, విష్ణు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, మునెప్ప, నాయకులు ఉప్పరి కృష్ణ, మీసాల కిష్టన్న, గోపాల్, వెంకటేష్, ఎమునప్ప, భూపతి నాయుడు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు ..

గట్టు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షలు 9వ రోజు ఫస్ట్ ఇయర్ ఫిజిక్స్, ఎకనామిక్స్ విద్యార్థులు జనరల్ 277 మంది విద్యార్థులకు 271 మంది విద్యార్థులు హాజరయ్యారు . ఒకేషనల్ విద్యార్థులు 60 మంది విద్యార్థులకు 54 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రానికి సెట్టింగ్ స్క్వాడ్స్ తనిఖీ చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ రాజు , డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు.



ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను .. విడుదల చేయాలి : బీఆర్ఎస్‌వీ



జోగులాంబ గద్వాల :

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ ఎస్‌వీ క్యాలె ండర్‌ను జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య విద్యార్థి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థులను మోసం చేసి గద్దెనెక్కి ఇచ్చిన హామీలను అమలు తుంగలో తొక్కి విద్యార్థుల పట్ల శాపంగా మారిందన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, కేవలం 12000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తా అని చెప్పి మోసం చేశా రన్నారు. ఇంతవరకు కాలేజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ల , ఫీజు రీయిం బర్స్‌మెంట్‌ను ఇవ్వలేదన్నారు. మహిళా విద్యార్థినులకు స్కూటీలు ఇస్తానని, చేయూత కింద రూ.2500 ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ వేస్తానని, దానిని జోక్ క్యాలెండర్‌గా తయారు చేసి నిరుద్యోగులను నిండా ముంచారని అన్నారు. 1023 గురుకులాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా విద్యార్థులు కలుషితమైన ఆహారం తిని ఇప్పటికే దాదాపు 83 పైగా విద్యార్థులు మరణించారన్నారు. విద్యార్థుల మరణానికి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, తక్షణమే మరణించిన విద్యార్థులకు ప్రతి విద్యార్థికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో బీఆర్ఎస్‌వీ కమిటీ కచ్చితంగా తమ పార్టీ అధినేత కేసీఆర్ దిశ నిర్దేశకత్వంలో ప్రయాణిస్తూ.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్‌వీ విద్యార్థుల సమస్యల పట్ల విద్యార్థులు, నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకులు మాజ్, కుర్వ వీరేష్, మాధవ్, మహేష్, నటరాజు, భరత్, నరసింహులు, నరేష్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతునాయుడు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు చట్ట బాధ్యత కల్పించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హను మంతు నాయుడు డిమాండ్ చేశారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని గతవారం రోజులుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ నందు చేపట్టిన నిరాహార దీక్షకు బీఆర్ఎస్ తరఫున సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్న పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టిన చట్టబద్ధత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్‌ల పట్ల ఎస్సీ వర్గీకరణ మాదిగ ఉపకులాల ప్రజల హక్కు అని , గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశంలో చెప్పిన విధంగానే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ మాదిగ ఉపకులాల ప్రజలకు ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధించుటకై గత 30 సంవత్సరాల నుండి గల్లి నుంచి ఢిల్లీ దాకా అనేక పోరాటాలు చేసి సుప్రీం కోర్టు ద్వారా అంతిమ తీర్పు వచ్చేదాకా పోరాడిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని అంతవరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని వెల్లడించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపట్టే ఏ కార్యక్రమానికైనా తాము పాల్గొని విజయవంతం చేసేందుకు సహక రిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోనేష్, నూర్ పాషా, డీ.శేఖర్ నాయుడు,శ్రీరాములు,బీచుపల్లి, గంజీపేట రాజు, ఎస్. రాముడు నాయుడు, బాసు గోపాల్,రాజు నాయుడు,తిరుమలేష్,ముని మౌర్య, నక్క రవి,శివ, రాజు,నల్ల గట్ల రామ, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలుదారులు రసీదు తీసుకోవాలి

- అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జీ మిథున్ తేజ



నవ తెలంగాణ - అలంపూర్

కొనుగోలుదారులు విధిగా రసీదు తీసుకోవాలని అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జీ మిథున్ తేజ అన్నారు. సోమవారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవ కార్యక్ర మంలో భాగంగా అలంపూర్ జూనియర్ సివిల్ కోర్ట్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మిథున్ తేజ మాట్లాడుతూ వినియోగదారుడు ప్రతి కొనుగోలుకు తప్పని సరిగా రసీదు తీసుకోవాలని, రసీదు తీసుకోవడం వల్ల ఏదైనా నష్టం జరిగిన, పరిహారం పొందవచ్చునని అన్నారు. ఈ విషయాలను తోటి వ్యక్తులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్, న్యాయవాదులు శ్రీనివాసులు, నాగరాజు యాదవ్, వెంకటేష్, యాకోబు, నాగయ్య, తిరుమలేష్, కోర్టు కు వచ్చిన కక్షిదారులు పాల్గొన్నారు.